
2లో

## పరకాలలో పట్టపగలు చోరీ

PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd


2లో

## భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna


హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 149 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- సోమవారం 27 మే 2024

# తెలంగాణలో గుట్కా తయారీ, అమ్మకంపై నిషేధం



**హైదరాబాద్,మే26 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆరోగ్యానికి హానికరమైన గుట్కాను నిషేధించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు గుట్కా తయారీ, అమ్మకాలపై నిషేధం విధిస్తూ ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఏడాది మే 24 నుంచి ఏడాది కాలం పాటు ఈ నిబంధనలు అమల్లో ఉంటాయని స్పష్టం చేశారు. గుట్కా, పాన్ మాసాలలో ఆరోగ్యానికి హాని కలిగించే పొగాకు, నికోటిన్ ఉండడం మూలంగానే వాటిని నిషేధించినట్లు పేర్కొన్నారు. గుట్కాను తయారు చేసినా, నిల్వ ఉంచినా, విక్రయాలు జరిపినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# విపక్ష కూటమి విజయం కోసం పాక్‌లో ప్రార్థనలు : ప్రధాని మోదీ



**పాకిస్తాన్,మే26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఎస్పీ–కాంగ్రెస్‌తో కూడిన విపక్ష ఇండియా కూటమి విజయం కోసం పాకిస్తాన్‌లో ప్రార్థనలు చేస్తున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సరిహద్దు వెలుపల నుంచి విపక్ష కూటమికి జీహాదీలు మద్దతు ఇస్తున్నారని ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని మోదీ ఆదివారం యూపీలోని బన్స్‌గావ్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి ప్రసంగించారు. ఎస్పీ–కాంగ్రెస్ ఓటు జీహాద్‌కు పిలుపు ఇస్తున్నాయని అన్నారు. పక్కా గృహాలు పొందనున్న 3 కోట్ల మంది పేదలు, రూ. 5 లక్షల వరకూ ఉచిత చికిత్స అందుకునే వృద్ధులు, ముద్ర పథకంతో రుణాలు పొందే కోట్లాది యువత, స్వయం ఉపాధి గ్రూపులకు చెందిన 3 కోట్ల మంది మహిళలు జూన్ 4న వెల్లడయ్యే తీర్పు కోసం వేచిచూస్తున్నారని మోదీ పేర్కొన్నారు.

# నేడే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక



**హైదరాబాద్,మే26 (పిసిడబ్ల్యూ న్యూస్):**ఉమ్మడి ఖమ్మం-నల్గొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం(మే 27) జరగనుంది. రేపు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నారు ఎమ్మెల్సీ ఉపఎన్నిక బరిలో మొత్తం 52 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వచ్చే నెల 5న ఎమ్మెల్సీ ఎన్నిక ఓట్ల లెక్కింపు జరగనుంది. ఎమ్మెల్సీ ఉపఎన్నిక సందర్భంగా రేపు ప్రత్యేక సెలవు ప్రకటించింది సీఈసీ. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ జిల్లాల్లో నిన్న సాయంత్రం 5 గంటలకు ఉప ఎన్నిక ప్రచారం ముగిసింది. దీంతో మూడు జిల్లాలో నేడు సాయంత్రం 4 గంటల వరకు వైన్‌షాప్స్ బంద్ కొనసాగనుంది.

# రూ.200 కోట్ల ధాన్యం కొనుగోళ్లు జరిగితే...

- రూ.2 వేల కోట్ల అవినీతి ఎలా సాధ్యమవుతుంది
- ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు న్యాయం చేస్తున్నాం
- తాలు, తరుగు విషయంలో అవినీతి చేస్తే చర్యలు
- పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నాయి
- బిజెపి ఫ్లోర్ లీడర్ పదవి కోసం మహేశ్వర్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు పంపారు
- బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాట్లు తాము చేయం
- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు




**హైదరాబాద్,మే26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో ఇప్పటివరకు రూ.200 కోట్ల ధాన్యం కొనుగోళ్లు జరిగితే రూ.2 వేల కోట్ల అవినీతి ఎలా సాధ్యమవుతుందని పౌరసరఫరాల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులకు న్యాయం చేస్తున్నామని ఆయన తెలిపారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, పిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ గౌడ్‌తో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్ మాట్లాడుతూ తాలు, తరుగు విషయంలో అవినీతి చేస్తే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.

వివరాలు 2లో

## ఉచిత విద్యుత్ హామీ నెరవేర్చాం : అరవింద్ కేజ్రీవాల్

**ఢిల్లీ,మే26 (పిసిడబ్ల్యూ న్యూస్):** లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఢిల్లీ సీఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ పంజాబ్‌లోని హెూషియార్పూర్‌లో ఆదివారం భారీ రోడ్‌షో నిర్వహించారు.గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో తాను ప్రచారానికి ఇక్కడకు వచ్చినప్పుడు ఉచిత విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చానని ఆ హామీని ఇప్పుడు నెరవేర్చానని చెప్పారు. ఢిల్లీలో విద్యుత్ బిల్లులు జీరోకు తీసుకొచ్చామని, ఇక్కడ కూడా జీరో బిల్లులు ఇస్తామని భరోసా ఇచ్చి దాన్ని పకడ్బందీగా అమలు చేశామని గుర్తుచేశారు. పంజాబ్‌లో మొహల్లా క్లినిక్స్ పనిచేస్తున్నాయని, గత రెండేండ్లుగా ఎన్నో సౌకర్యాలు, సేవలు ప్రజలకు అందుబాటులోకి వచ్చాయని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి భంగపాటు తప్పదని, విపక్ష ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని కేజ్రీవాల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# నాలుగు నెలల్లో పెరిగిన రిజిస్ట్రేషన్‌లు

- గతేడాది కంటే 15 శాతం అధికంగా నమోదు
- రంగారెడ్డి జిల్లాలో 46 శాతం
- హైదరాబాద్ పరిధిలో 70 శాతం పెరుగుదల
- ఎన్నికల కోడ్ ముగియగానే రియల్‌సంస్థలతో సిఎం సమావేశం




**హైదరాబాద్,మే26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రియల్ వ్యాపారం పుంజుకుంటోంది. అందులో భాగంగా 2024 సంవత్సరం జనవరి నుంచి ఏప్రిల్ వరకు జరిగిన రిజిస్ట్రేషన్ల గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. గతేడాది కంటే దాదాపు 15 శాతం అధికంగా ఈ సంవత్సరం రిజిస్ట్రేషన్‌లు జరిగాయి. హైదరాబాద్, మేడ్చల్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల్లో జరిగిన స్థిరాస్తి రిజిస్ట్రేషన్‌లను తీసుకుంటే రంగారెడ్డి జిల్లాలో అత్యధికంగా

వివరాలు 2లో




# పౌర సరఫరా శాఖలో భారీ స్కాం..

## - బీజేపీ పాత్ర కూడా ఉందని అనుమానాలు వస్తున్నాయి : కేటీఆర్

**హైదరాబాద్,మే26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పౌర సరఫరాల శాఖలో జరిగిన భారీ కుంభకోణంలో సీఎం రేవంత్ రెడ్డి పాత్ర కూడా ఉండే అవకాశం ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ స్కాంలో హైదరాబాద్ నుంచి ఢిల్లీ పెద్దల దాకా అనేక మంది హస్తం ఉందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెలిపారు. ఈ మొత్తం స్కాంలో బీజేపీ పాత్ర కూడా అనుమానాస్పదంగా ఉందన్నారు. బీజేపీ పార్టీ శాసనసభా పక్ష నేతనే స్వయంగా అవినీతి జరిగిందని చెబుతున్నా.. కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. ఈ మొత్తం వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వ పాత్రపై కూడా తమకు అనుమానం వస్తుందని చెప్పారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ తరపున పలు డిమాండ్లు చేశారు. **ఇవే ఆ డిమాండ్లు..:** 90 రోజుల టెండర్ గడువు ముగిసినా ధాన్యాన్ని లిఫ్ట్ చేయని ఏజెన్సీలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. వాటిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలి.రైస్ మిల్లర్లు కొంటామని సుముఖత వ్యక్తం చేసినా అసలు టెండర్లు ఎందుకు పిలిచారు? దీనిపై శ్వేతపత్రం విడుదల చేయాలి.మా ప్రభుత్వంలో టెండర్లు పిలిచినా.. తక్కువ ధర వస్తే రద్దు చేశాం.. క్వింటాలుకు రూ.2100కి కొనేందుకు రైస్ మిల్లర్లే సిద్ధంగా ఉన్నప్పుడు అంత కంటే తక్కువ వస్తే ఏం లాభమని ఆ టెండర్లను రద్దు చేశాం.. కానీ రూ.2100 కంటే తక్కువ ధర వచ్చినా ఎందుకు టెండర్ ఆమోదించారు. బ్లాక్ లిస్ట్‌లో పెట్టిన సంస్థలను ప్రత్యేకంగా మినహాయింపు ఇచ్చారో చెప్పాలి.నిబంధనల ప్రకారం 90 రోజుల్లో లిఫ్టింగ్ జరగాలి. 20 శాతమే లిఫ్టింగ్ జరిగింది. ఇప్పుడు ఎక్స్‌టెన్షన్ ఇద్దామని చూస్తున్నారు. దానిపై ఎక్సటెన్షన్ ఇవ్వకుండా.. టెండర్‌ను రద్దు చేయాలి.ఇప్పటివరకు ఏజెన్సీల బాధ్యత ధాన్యం సేకరణ మాత్రమే.. కానీ కాంట్రాక్ట్ దక్కించుకున్న సంస్థలు డబ్బుల వసూలులో ఉన్నారు. దీనికి ఎలా అనుమతి ఇచ్చారో సమాధానమివ్వాలి. అవసరమైతే ఎఫ్‌సీఐ కూడా దీనిపై ఈడీకి ఫిర్యాదు చేయాలి. మనీలాండరింగ్ జరిగింది కాబట్టి దీనిపై ఈడీ విచారణ జరపాలి.ధాన్యం లిఫ్ట్ చేయకుండా రూ.2236 చొప్పున చెల్లించాలని రైస్ మిల్లర్లను వేధిస్తున్న వ్యవహారం మనీలాండరింగ్ కిందకు వస్తుంది. ఇది పెద్ద కుంభకోణం. ఎఫ్‌సీఐ దీనిపై సీబీఐ, ఈడీకి ఫిర్యాదు చేయాలి. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని ఎఫ్‌సీఐ స్పందించాలి. లేకపోతే బీజేపీపై కూడా అనుమానాలు తలెత్తుతాయి.మీకు చిత్తశుద్ధి ఉంటే, మీ మంత్రి కడిగిన ముత్యమైతే సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని సీఎం రేవంత్ రెడ్డిని కేటీఆర్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం, భద్రాద్రి విద్యుత్ కొనుగోళ్ల మాదిరిగా.. పౌరసరఫరాల శాఖలోని రెండు టెండర్లపై కూడా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని అన్నారు. ఎఫ్‌సీఐ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోయినా.. ఈవ్యవహారాన్ని వదిలిపెట్టమని తెలిపారు. ఆధారాలతో సహా న్యాయస్థానాలను ఆశ్రయించి న్యాయపోరాటం చేస్తామని చెప్పారు. ఏజెన్సీల ముందు పెడతామని తెలిపారు. తప్పకుండా ప్రజాక్షేత్రంలో వీళ్లను వదిలిపెట్టమని స్పష్టం చేశారు.

# పరకాలలో పట్టపగలు చోరీ

**- బంగారం- వెండి- నగదు అపహరణ**





**పరకాల, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల పట్టణంలోని సగర వీధిలో ఆదివారం పట్టపగలే చోరీ జరిగింది. ఈ సంఘటనలో ఇంట్లో ఉన్న బంగారం, వెండి, నగదు అపహరించుకుపోయారు. ఆ వీధికి చెందిన అనంతుల ప్రకాష్ అతని భార్య కలిసి ఉదయమే తమకు గల షాప్ కు వెళ్లిపోయారు. సాయంత్రం ఇంటికి రాగా తాళం పగలగొట్టి ఉంది. లోనికి వెళ్లగా ఇంట్లో వస్తువులంతా చిందరవందరంగా పడి ఉన్నాయి. బీరువా తెరిచి అందులోంచి బంగారం, వెండి, నగదు చోరీ జరిగిందని బాధితులు చెప్పారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# భద్రాచలంలో భారీగా గంజాయి పట్టివేత



**హైదరాబాద్,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాచలంలో భారీగా గంజాయిని పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని తరలిస్తున్నారనే సమాచారం మేరకు కూనవరంలోని ఆర్టీఏ ఆఫీస్ సమీపంలో తనిఖీలు చేప ట్టారు. రెండు వాహనాల్లో తరలిస్తున్న 472 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని మోతుగూడెం, సుకుమామిడి నుంచి హైదరాబాద్‌కు తరలిస్తుండగా తనిఖీలు చేపట్టి పెద్ద మొత్తంలో గంజాయిని పట్టుకున్నారు. ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# జీఓ 46 తెచ్చింది ఎవరు, దానిపై పిల్ వేసింది ఎవరూ?

**- ఎమ్మెల్సీ బల్మూరి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌ల మధ్య మాటల యుద్ధం**

**హైదరాబాద్,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** జీఓ 46పై బిఆర్ఎస్, కాంగ్రెస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే జీఓ 46 ను రద్దు చేస్తామన్న కాంగ్రెస్ నిరుద్యోగులకు మొండిచేయి చూపిందని ట్విట్టర్ వేదికగా బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శలు చేశారు.ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కౌంటర్ ట్వీట్ వేశారు. ఏమంటున్నారో మీకు అయినా అర్థం అవుతుందా సార్! జనాలు చూస్తే నవ్విపోతారు. జీఓ 46 తెచ్చింది ఎవరు, దానిపై పిల్ వేసింది ఎవరూ? చరిత్ర మరిచారేమో, ఈ జీఓ తెచ్చింది, నిరుద్యోగులపైన రుద్దింది మీ దొర ఆధ్వర్యంలోని పాత ప్రభుత్వం. మీరే జీఓలు ఇచ్చి, మీరే పిల్ వేసి లబోదిబోమనడం తగునా! ఆ జీఓ ఇచ్చినప్పుడు మీరందరూ తాగున్నారా లేక ఇప్పుడు ఓటమి జీర్ణించుకోలేక తాగి ఇలా చేస్తున్నారా? అని బల్మూరి వెంకట్ ట్వీట్‌లో పేర్కొన్నారు.



# రూ.200 కోట్ల ధాన్యం కొనుగోళ్లు జరిగితే...

(మొదటి పేజీ తరువాయి)

### మిల్లర్లపై రూల్స్ ప్రకారం నడుచుకుంటున్నాం

1.30 కోట్ల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు చేసినట్లు చెబుతున్నారన్నారు. ఒక్క గింజ సన్న బియ్యం కూడా కొనలేదని ప్రతిపక్షాలు అంటున్నాయని ఆయన ధ్వజమెత్తారు. రూ.42లకు కిలో సన్నబియ్యం ఇస్తే ప్రభుత్వం ఎంతైనా కొనుగోలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. సన్నబియ్యంపై ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదని, సన్నబియ్యంపై టెండర్ పెట్టి రద్దు చేశామని ఆయన వివరించారు. మిల్లర్లపై రూల్స్ ప్రకారం పోయే ప్రభుత్వం తమదని ఆయన చెప్పుకొచ్చారు.

### ప్రతిపక్షాల తప్పుడు ప్రచారం మంచిది కాదు

తనపై బాధ్యతారహితమైన ఆరోపణలు చేస్తున్నారని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో క్వింటాల్ ధాన్యం ధర రూ.1700ల వచ్చిందని, తమ ప్రభుత్వంలో క్వింటాల్ ధాన్యం ధర రూ.2007లు పలికిందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు రూ.1,100 కోట్ల అదనపు ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు. కేంద్రీయ బండారును బ్లాక్ లిస్టులో పెట్టింది, తీసేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆయన దుయ్యబట్టారు. అందుకే ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారం రాష్ట్రానికి మంచిది కాదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హెచ్చరించారు.

### సిఎం దగ్గరకు ల్యాండ్ సెటిల్‌మెంట్ కోసం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

తాను రాష్ట్రంలో యూ ట్యాక్స్ వసూల్ చేస్తున్నానంటూ బిజెపి ఎల్పీ నేత, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి ఉత్తమ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. వినతిపత్రాలు తీసుకొచ్చి సిఎం దగ్గరికి పోయి లోపలికి వెళ్లాక ల్యాండ్ సెటిల్‌మెంట్ విషయాలను మహేశ్వర్ రెడ్డి మాట్లాడుకున్నారని మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలకు కౌంటర్ ఇచ్చారు. బిజెపి ఫ్లోర్ లీడర్ పదవి కోసం మహేశ్వర్ రెడ్డి ఢిల్లీకి డబ్బులు పంపారని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. తాను వెయ్యి కోట్లు వసూలు చేశానని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి మాట్లాడుతున్నారని, కానీ, తాను ఎవరి దగ్గర నయా పైసా కూడా తీసుకోలేదని ఆయన స్పష్టం చేశారు. తనపై నిరాధారణ ఆరోపణలు చేస్తున్నారని, ఇప్పటికైనా ఇలాంటి నీచపు మాటలు మానుకోవాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీకి డబ్బులు పంపించే సంస్కృతీ బిజెపికి ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

### తడిసిన ధాన్యాన్ని మద్ధతు ధరకే...

బిఆర్ఎస్, బిజెపి మాటల్లో నిజం లేదని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. సివిల్ సప్లై శాఖలో వందల కోట్ల అవినీతి జరిగిందని ప్రతిపక్షాలు చేస్తోన్న ఆరోపణల్లో నయా పైసా నిజం లేదని మంత్రి వ్యాఖ్యానించారు. 10 ఏళ్లలో సివిల్ సప్లయ్ శాఖను బిఆర్ఎస్ ఆగం పట్టించిందన్నారు. ధాన్యం కొన్న మూడు, నాలుగు రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు వేశామని ఆయన చెప్పారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా మద్దతు ధరకే కొనుగోలు చేశామని తెలిపారు.

### నాపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకోను

తాను ఉత్తమ్‌కుమార్ రెడ్డినని తనపై తప్పుడు ఆరోపణలు చేస్తే అస్సలు ఊరుకోనని ఆయన హెచ్చ రించారు. పౌరసరఫరాల శాఖను గత బిఆర్ఎస్ ప్రభుత్వం నాశనం చేసిందని, రూ.11 వేల కోట్ల అప్పుల్లో ముంచిందని ఆయన ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వం కన్నా తాము వేగంగా ధాన్యం కొనుగోలు చేశామని ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోళ్లలో అవినీతి లేదని, రైతులకు మేలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రైస్ మిల్లర్ల విషయంలో రూల్స్ పకడ్బందీగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. నిబంధనలు పాటించని వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

### సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌పై గత ప్రభుత్వం రూ.59 వేల కోట్లు

సివిల్ సప్లయ్ కార్పొరేషన్‌పై గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ.59వేల కోట్లు అప్పు చేసిందని మంత్రి ఉత్తమ్ ఆరోపించారు. మేం వచ్చే నాటికి సివిల్ సప్లయ్ శాఖను రూ.11వేల కోట్ల అప్పుల్లో ముంచిందని ఆయన విమర్శించారు. రూ.20 వేల కోట్ల ధాన్యాన్ని గాలికి వదిలేసి పోయారని ఆయన మండిపడ్డారు. ఒక్క గింజ సన్నబియ్యం కొనకుండా స్కాం ఎలా చేశామని ఆయన నిలదీశారు. డిఫాల్టర్ అయిన మిల్లులకు ప్రభుత్వం ధాన్యం ఇవ్వడం లేదని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పాలనలో నడిచినట్లే ఇప్పుడు నడవాలంటే కుదరదన్నారు. బిఆర్ఎస్, బిజెపి చుట్టూ డిఫాల్టర్ మిల్లర్లు చేరి ఈ ఆరోపణలు చేయిస్తున్నారని ఆయన మండిపడ్డారు.

### కరెంట్ పోయిందంటూ కెసిఆర్ దుష్ప్రచారం: మంత్రి శ్రీధర్ బాబు

బిఆర్ఎస్ ప్రభుత్వం, కెసిఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్ అయ్యారు. కెసిఆర్ జనరేటర్‌లతో సభలు పెట్టి కరెంట్ పోయిందంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఎంజీఎంలో కరెంట్ పోయిందంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రికార్డు స్థాయిలో వినియోగం పెరిగినా విద్యుత్‌ను సరఫరా చేశామన్నారు. బిఆర్ఎస్ పాలనలోనే ఎంజీఎంలో ఎలుకలు పేషంట్లను కాళ్లు కొరికిన విషయం మరిచిపోయారా అని మంత్రి శ్రీధర్ బాబు ప్రశ్నించారు. పరిపాలనను గాడిన పెట్టే పనిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బిఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన పొరపాట్లు తాము చేయకుండా ముందుకెళ్తున్నామన్నారు. మేడిగడ్డపై విపక్షాలను కూడా సలహాలు ఇవ్వాలని కోరామన్నారు.

### బిజెపిలోకి వెళ్లగానే మహేశ్వర రెడ్డికి ఇంత బుద్ధి వచ్చిందా?: ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

బిజెపి ఎమ్మెల్యే మహేశ్వర రెడ్డికి బిజెపిలోకి వెళ్లగానే ఇంత బుద్ధి వచ్చిందా? వాళ్ల తప్పులు ఒప్పులుగా మారాయా? అంటూ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ఆరోపించారు. లీడర్ కావాలని కోరికతో నిజాలను దాస్తావా మహేశ్వర రెడ్డి?, ఏదైనా మాట్లాడుతా అంటూ ఆయన ఫైర్ అయ్యారు. పేపర్‌లో పేరు వస్తే చాలు అని మహేశ్వర రెడ్డి అనుకుంటున్నారని, ఎక్కువ మాట్లాడితే పెద్ద లీడర్ అవ్వరని ఆయన పేర్కొన్నారు. వాస్తవాలు మాట్లాడితే పెద్ద లీడర్ కాలేవని ఆయన తెలిపారు. తడిచిన ధాన్యాన్ని కొన్న ప్రభుత్వం ఏదైనా ఉందా? సివిల్ సప్లయ్ డిపార్ట్‌మెంట్ ఇంత అప్పుల్లోకి పోవడానికి కేంద్రం కారణం కాదా? అని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ధాన్యం ఏవరేజ్ ధర రూ.1700లు మాత్రమేనని, ఇప్పుడు మిల్లర్లు చేస్తున్న తప్పుకు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తారా? మిల్లర్ల విషయంలో ఇప్పటికే చాలా మార్పులు తెచ్చాం, ఐదు సంవత్సరాల్లో కెసిఆర్ రుణమాఫీ చేయలేదు. తాము ఐదు నెలల్లో చేయబోతున్నాం, బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ ఇస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు.

---

# నాలుగు నెలల్లో పెరిగిన రిజిస్ట్రేషన్‌లు

(మొదటి పేజీ తరువాయి)

46 శాతం రిజిస్ట్రేషన్‌ల పెరుగుదల నమోదయ్యింది. దీంతోపాటు హైదరాబాద్ పరిధిలోనూ 70 శాతం రిజిస్ట్రేషన్లు పెరగడం విశేషం.కొత్త ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రతిపక్షాలు రియల్‌రంగం పడిపోయిందని చేస్తున్న ప్రచారానికి చెక్ పెట్టడానికి సిఎం రేవంత్ పాలనలో పారదర్శకత చూపిస్తున్నారు. అందులో భాగంగా రియల్‌రంగం పడిపోకుండా, కొత్త పెట్టుబడులు వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. రియల్‌రంగం నిపుణులతో ఎప్పటికప్పుడు సమీక్షలు జరుపుతూ వారికి కావాల్సిన అనుమతుల గురించి అడిగి తెలుసుకుంటున్నారు. నగరంలో ఆకాశహార్మ్యాల నిర్మాణంతో పాటు పలు ఐటి కంపెనీల ఆఫీస్ స్పేస్‌ను అధికంగా వినియోగించుకునేలా ప్రభుత్వం తరపున సిఎం చర్యలు చేపట్టారు. ఎన్నికల కోడ్ ముగియగానే రియల్‌రంగ ప్రముఖులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమావేశం నిర్వహించాలని నిర్ణయించినట్టుగా తెలిసింది.

### త్రిబుల్ బెడ్‌రూం అంతకన్నా గృహాల కొనుగోళ్లు ఎక్కువ

హైదరాబాద్ మార్కెట్‌లో మూడువేల చదరపు అడుగులు, (త్రిబుల్ బెడ్‌రూం అంతకన్నా) ఎక్కువ విస్తీర్ణం కలిగిన గృహాల కొనుగోలు చేసే వారి సంఖ్య స్వల్పంగా పెరిగింది. రెండు నుంచి మూడు వేల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు కూడా గతేడాది కంటే పది శాతానికి పైగా పెరిగాయి. సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు కొనుగోలు చేసే వెయ్యి నుంచి రెండు వేల చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఇళ్ల రిజిస్ట్రేషన్లు ఏకంగా 70 శాతం పెరిగాయి. 1000 చదరపు అడుగుల విస్తీర్ణం కలిగిన ఇళ్లను కొనుగోలు చేసే వారి శాతం తగ్గుముఖం పడుతున్నట్లు గణంకాలు స్పష్టం చేస్తున్నాయి.జనవరి నుంచి ఏప్రిల్ వరకు స్థిరాస్తుల రిజిస్ట్రేషన్లను పరిశీలిస్తే ఎన్నికల సమయంలోనూ క్రయ,విక్రయాలు జోరుగా కొనసాగాయి. 2023లో జనవరి నుంచి ఏప్రిల్ వరకు 22,632 గృహాలు రిజిస్ట్రేషన్ జరగ్గా ఈ సంవత్సరం ఇదే సమయంలో 26,027 ఇళ్లు రిజిస్ట్రేషన్ అయినట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇది అంతకు ముందు ఏడాది కంటే 15 శాతం అధికమని అధికారులు పేర్కొంటున్నారు. అదేవిధంగా గతేడాది హైదరాబాద్ స్థిరాస్తిరంగంలో 15 శాతం పెరుగుదల నమోదు కాగా, ఈ ఏడాది 16 శాతం వృద్ధి నమోదైంది. మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో గత 46 శాతం పెరుగుదల నమోదు కాగా, ఈ సంవత్సరం స్వల్పంగా తగ్గి 39 శాతానికే పరిమితమైంది. ఇక రంగారెడ్డి జిల్లా పరిధిలో గతేడాది 39 శాతం పెరుగుదల నమోదు కాగా, ఈసారి ఏకంగా 46 శాతం వృద్ధి కనబరిచింది.

### బెంగళూరులో పెరిగిన ధరలు

బెంగళూరులో గతేడాది మొదటి త్రైమాసికంలో తొమ్మిది వేలుగా ఉన్న సగటు చదరపు అడుగు ధర ఈ సంవత్సరం పదిన్నర వేలకు ఎగబాకి 19 శాతం పెరిగింది. ఢిల్లీలో చదరపు అడుగు ధర 16 శాతం పెరుగుదల నమోదు చేయగా, అహ్మదాబాద్, పుణెలో 13 శాతం, హైదరాబాద్‌లో 9 శాతం, ముంబైలో 6 శాతం, కలకత్తాలో 7 శాతం, చెన్నైలో 4 శాతం పెరుగుదల నమోదయ్యింది. ధరల పెరుగుదల బెంగళూరులో అత్యధికంగా ఉండగా, ఆ తర్వాత స్థానంలో ఢిల్లీ, పుణె, హైదరాబాద్‌లు ఉన్నాయి.

---

# హైదరాబాద్‌లో రూ. 2 కోట్ల విలువైన సెల్‌ఫోన్లు సీజ్.. 31 మంది అరెస్ట్

**హైదరాబాద్,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో సెల్‌ఫోన్ల చోరీకి పాల్పడుతున్న 31 మందిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠా నుంచి 713 సెల్‌ఫోన్లు, రెండు కంప్యూటర్లు, ఒక ల్యాప్‌టాప్, స్కూటర్, ఆటో రిక్షాను స్వాధీనం చేసుకున్నారు. ఈ 31 మందిని పోలీసులు రిమాండ్‌కు తరలించారు. సీజ్ చేయబడిన ఫోన్ల విలువ రూ. 2 కోట్లు అని పోలీసులు తెలిపారు.లంగర్‌హౌజ్‌లో ఈ నెల మొదట్లో ఓ వ్యాపారిని గుర్తు తెలియని దుండగులు హత్య చేశారు. ఇద్దరు దొంగలు కలిసి వ్యాపారిని హత్య చేసినట్లు పోలీసలు విచారణలో తేలింది. దీంతో వారిని అదుపులోకి తీసుకుని విచారించగా, సెల్‌ఫోన్ల చోరీ బయటపడింది. దొంగలు ఫోన్లను చోరీ చేసి, మరో గ్యాంగ్‌కు అప్పగిస్తున్నట్లు తేలింది. వీరు ఆ ఫోన్లను ఆఫ్రికన్ దేశాల్లో విక్రయిస్తున్నట్లు నిర్ధారణ అయింది.15 మంది కలిసి సెల్ ఫోన్లను చోరీ చేస్తే మరో 16 మంది వాటిని కొనుగోలు చేసి, ఇతర దేశాల్లో విక్రయిస్తున్నారు. ఆపిల్ ఐఫోన్, శ్యాంసంగ్, వివో, రియల్‌మీ, వన్ ప్లస్, ఒప్పో లాంటి ఖరీదైన ఫోన్లను చోరీ చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు. దొంగిలించిన ఫోన్లను ఎవరైతే కొనుగోలు చేస్తున్నారో.. వారు ముందే దొంగలకు డబ్బులు అప్పజెప్పి చోరీలకు ప్రోత్సహించినట్లు తేలింది.



# మధుమేహ వ్యాధి పట్ల అవగాహన తప్పనిసరి : జస్టిస్ ఎన్‌వి రమణ

**కొండాపూర్,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** మధుమేహ వ్యాధి పట్ల ప్రజలు సరైన అవగాహన కలిగి ఉండాలని భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఎన్‌వి రమణ అన్నారు. ఆదివారం ఫిల్మ్‌నగర్‌లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన డయాబెటిస్ ఎక్స్‌పో- 2024కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వ్యాధి దరిచేరకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు , వచ్చాక పాటించాల్సిన నియమాలపై ప్రత్యేక అవగాహన కలిగి ఉండాలని సూచించారు.మధుమేహ వ్యాధి చాపకింద నీరులా విస్తరిస్తుందని, దేశంతో పాటు హైదరాబాద్ నగరంలో వ్యాధి తీవ్రత పెరుగుతుందన్నారు. యువత, చిన్న పిల్లలు సైతం మధుమేహ వ్యాధికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మారుతున్న జీవన విధానాలు, ఆహారపు అలవాట్లు ప్రధాన కారణంగా మారుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ ఆహార నియమాలు, వ్యాయామాలు పాటించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంట్రాలజీ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్‌రెడ్డి, డాక్టర్ రెడ్డీస్ ల్యాబోరేటరీస్ చైర్మన్ డాక్టర్ కె సతీష్‌రెడ్డి, ప్రొఫెసర్ బీకే సహాయ్, డాక్టర్ వీ మోహన్, డాక్టర్ ఆర్ఎం అంజన తదితరులు పాల్గొన్నారు.



# రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్

**హనుమకొండ, మే26 (పిసిడబ్ల్యూ న్యూస్):**రోటరీ క్లబ్ ఆఫ్ హనుమకొండ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఆదివారం రోజున హంటర్ రోడ్డు లోపల భద్రకాళి బండు దగ్గర కడాయి డ్రైవ్ ఇన్ లో రోటరీ ఫ్యామిలీ సభ్యులందరికీ ఉచిత హెల్త్ చెకప్ లు ప్రెసిడెంట్ అన్నం రవీంద్రనాథ్, సెక్రెటరీ శిరీష్ కుమార్, ట్రెజరర్ గంగోజుల నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఫ్రీ హెల్త్ చెకప్ లో దాదాపు రోటరీ 70 కుటుంబాల వరకు పాల్గొన్నారు. ఇందులో శరత్ మ్యాక్స్ విజన్ ఐ హాస్పిటల్ టీమ్ వైద్యులు డాక్టర్ శరత్ కుమార్ , శ్రీ చక్ర హాస్పిటల్ వైద్యులు డాక్టర్ వేముల ప్రసాద్ రావు డాక్టర్ దివ్య ధాత్రి, డెంటల్ డాక్టర్ ప్రతీక్, డాక్టర్ ప్రసాద్, మెడ్ హెల్త్ అండ్ ఐ వి ఎఫ్ హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మానస, డాక్టర్ శ్రీ పాల్, డాక్టర్ రాజేశ్వర చారి ఫిజీషియన్, డాక్టర్ రిదిమ, ఇతర రోటరీ డాక్టర్లు పాల్గొని ఫ్రీ




చెకప్ చేశారు. మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ స్పాన్సర్ బి నరసింహారెడ్డి అందించారు. ఈ ఫ్రీ చెకప్ లో డాక్టర్ వేముల ప్రసాద్ రావు అండ్ డాక్టర్ దివ్య మాట్లాడుతూ డయాబెటిక్, జనరల్ ఫిజీషియన్ గురించి రోటరీ సభ్యులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రోటరీ



సభ్యులు సూర్య సతీష్ , విజయకుమార్, ప్రవీణ్ కుమార్, మైపాల్ రెడ్డి తదితర రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

# గుట్కా తయారీ అమ్మకంపై తాత్కాలిక నిషేధం

**మేడ్చల్ మల్కాజ్గిరి,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ ప్రభుత్వం ప్రజలను దృష్టిలో పెట్టుకొని సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో గుట్కా తయారీ, అమ్మకాలపై ఒక సం, పాటు నిషేధం విధిస్తూ ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పొగాకు, నికోటిన్‌లను కలిగిన ఉత్పత్తులు, ప్యాక్ చేసిన గుట్కా, పాన్‌మసాలాల తయారీ, విక్రయాలను నిషేధించినట్లు వెల్లడించింది. ఈ ఉత్పత్తుల నిల్వ, పంపిణీ, రవాణాపై నిషేధం ఉంటుందని స్పష్టం చేసింది. మే 24 నుంచే ఈ నిషేధం అమల్లోకి వచ్చేసిందని తెలిపింది. ఆహార భద్రత, ప్రమాణాల చట్టం – 2006లోని సెక్షన్ 30 లోని సబ్–సెక్షన్ (2)లోని క్లాజ్ (ఎ) కింద లభించే అధికారాలను వినియోగించే రాష్ట్ర ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసింది. ఆహార భద్రత, ప్రమాణాల రెగ్యులేషన్స్– 2011 ప్రకారం ప్రజారోగ్య పరిరక్షణ దృష్ట్యా ఈ నిర్ణయం(గుట్కా నిషేధం ) తీసుకున్నట్లు పేర్కొంది. నిషేధనికి సంబంధించిన ఉత్తర్వులను తెలంగాణలోని అన్ని పోలీస్ కమిషనరేట్లతో పాటు ఆర్టీసీ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులకు పంపించారు. ఆర్టీసీ బస్సులు, ట్రైన్లలో పాన్ మసాలాలు, గుట్కాలను రవాణా చేయడంపైనా నిషేధం అమల్లో ఉంటుంది. దీనిపై అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఇప్పటికే తమిళనాడులో కూడా గుట్కాలు, పాన్ మసాలాలపై నిషేధం ఉన్నది. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రజల ఆరోగ్యం కొంత మేరకు మెరుగు పడే అవకాశం ఉన్నది. కాని తాత్కాలికంగా కాకుండా పూర్తిగా నిషేధం కావాలి అని ప్రజలు కోరుచున్నారు.



Accordingly the following notification will be published in the Extra-Ordinary issue of the Telangana State Gazette.

NOTIFICATION

Notification No. 602/FSS-1/2024 : In exercise of the powers conferred under clause (a) of Sub-section (2) of Section 30 of Food Safety and Standards Act, 2006 read with 2.3.4 of Food Safety and Standards (Prohibition and Restriction on Sales) Regulation 2011 and in the interest of public health, Commissioner of Food Safety, Telangana State hereby prohibits the manufacture, storage, distribution, transportation and sale of Gutkha / Panmasala which contains tobacco and nicotine as an ingredient which are packed in sachets /pouches/package/containers etc., or by whatever name it is called in the entire State of Telangana **for a period of one year with effect from 24th May, 2024.**

Hyderabad
Dated: 24-05-2024.

COMMISSIONER OF FOOD SAFETY
Commissioner of Food Safety
Telangana State
Hyderabad

To
The Commissioner of Printing, Stationery & Stores Purchase (PW) Telangana State, Hyderabad *(with a request to publish the Notification in Extra-Ordinary Gazette of Telangana and supply 200 copies to the Commissioner of Food Safety, Institute of Preventive Medicine, Public Health Labs., Food (Health) Admn., Narayanaguda, Hyderabad – 29 for official use.*
**Copy to :**
The Secretary, HM &FW Department, Telangana, Hyderabad.
The Director General of Police, Telangana State, Hyderabad.
The Director General, Vigilance & Enforcement, Telangana State, Hyderabad.
The Commissioner of Commercial Taxes, Telangana State, Hyderabad.
The Commissioner of Industries, Telangana State, Hyderabad.
The Commissioner of Transport, Telangana State, Hyderabad.
The Commissioner of Food, Civil Supplies & Consumer Affairs, Hyderabad.
The Commissioner & Director of Municipal Administration, Hyderabad.
The Commissioner of Panchayat Raj and RD, Telangana State, Hyderabad
The Commissioner of Information & Public Relations, Telangana, Hyderabad.
The Advocate General, Telangana State, High Court, Hyderabad.
The Managing Director, TSRTC, Telangana, Hyderabad.
The Commissioner of Central Excise, GOI, Ayakar Bhavan, Hyderabad.
All District Collectors & Executive Magistrate in the State of Telangana.
All Superintendents of Police in the State of Telangana.
All Additional Collectors in the State of Telangana.
The Chief Executive Officer, Food Safety and Standards Authority of India, FDA Bhawan, Kotla Road, New Delhi-110 011.
All Food Safety Commissioners of States /UTs for information.
Copy to Stock File.

# కన్నపు నేరములకు పాల్పడుతున్న అంతర్ జిల్లా దొంగల ముఠా అరెస్టు






**హసన్‌పర్తి, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పోలీస్ కమిషనరేట్ కాజీపేట్ సబ్ డివిజన్ హసన్ పర్తి, ఎల్కతుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుల అరెస్ట్ కు సంబందించి వివరాలను హసన్ పర్తి పోలీసు స్టేషన్ లో పత్రికా సమావేశం ఏర్పాటు చేసి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ జా ఆదేశాల మేరకు కాజీపేట ఏసీపి తిరుమల్ ఆదేశాను సారం హసన్ పర్తి సిఐ జె సురేష్ ఆధ్వర్యంలో నేరస్తులను అరెస్టు చేసి వారి వివరాలు తెలియచేయడం జరిగింది.నిందితుల వివరములుఎ–1) రాజారాం సొల్లంకి లక్ష్మణ్ గోవిందు వయసు 5 సం.. లు కమ్మరి కులానికి చెందినవాడు ఆర్/ ఓ పాలకుర్తి గ్రామం ప్రస్తుతం ఎర్రగట్టు గుట్ట సమీపంలో నివాసం ఉంటు న్నాడు. అలాగేఎ–2) చవాన్ రాజు సోలంకి తండ్రి శంకర్ వయ సు 26 కమ్మరి కులానికి చెందినవాడు ఆర్/ఓ బాబానగర్ చంద్ర యాన్ గుట్ట హైదరాబాద్ ప్రాంతం.నిందితుల వద్ద నుండి స్వాధీన పరుచుకున్న వాటి వివరాలుబంగారం ఆభరణాలు 5,60,000/– వెండి ఆభరణాలు 20,000ఎల్ఇఢీ టి వి = 30,000/–32 స్మార్ట్ ఫోన్లు = 4,80,000/– మొత్తం విలువ...10,9000/–హసన్ పర్తి మరియు ఎల్కతుర్తి గ్రామాలలో జరిగినటువంటి దొంగతనాలకు పాల్పడుతున్నటువంటి ఈ ముఠా అర్ధరాత్రి నిద్రిస్తున్నటువంటి ఇండ్లలో అలాగే తాళం వేసి ఉన్న ఇంట్లో వీరు రాడ్డుతో తాళం పగల గొట్టి అందులో స్మార్ట్ మొబైల్ ఫోన్లు మరియు టీవీలు అలాగే విలువైన వస్తువులైనటువంటి వెండి మరియు బంగారు ఆభరణాలను దోచుకెళ్తుంటారు. వీరు పగటిపూట ఆటోలో రక్కి చేసుకుంటూ ఎవరు లేని ప్రదేశాలను ఎంచుకొని రాత్రి సమయం లో వచ్చి ఆ ప్రదేశాలలో మొబైల్ ఫోన్లు మరియు విలువైన వస్తు వులను దొంగతనం చేసుకొని వచ్చిన సొమ్ముతో జల్సాలు చేసే వారు. ఇలా దొంగతనం చేసిన దొంగసొత్తును, ఫోన్లను మరియు టీవీలను హైదరాబాదులోని జుమానాద్ బజార్లో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మేవారు. ఈరోజు హసన్ పర్తి పరిధిలోని నల్లగుట్ట వద్ద వెహికల్ చెకింగ్ చేస్తున్న సందర్భంలో అనుమానాస్పదంగా ఒక ఆటో ఆపగా వారు ఆపకుండా తప్పించుకునే ప్రయత్నం చేయగా పోలీసులు వారిని వెంబడించి పట్టుకొని విచారించగా వారు హసన్పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు దొంగతనాలు ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం చేసినట్టు ఒప్పుకున్నారు. ఈ దొంగతనం చేదించడంలో ప్రతిభ చూపినటువంటి హసన్పర్తి సీఐ జ సురేష్ మరియు ఎస్సైలూ రాజు, అశోక్, క్రైమ్ కానిస్టేబుల్ క్రాంతి కుమార్, మధు, మధుకర్ రెడ్డి ఐడి అసిస్టెంట్ సల్మాన్ పాషా, నగేష్ లను వరంగల్ కమిషనర్ అంబర్ కిషోర్జా ఐపీఎస్ అభినందించడం జరిగింది.

# టిపిసిసి కల్లుగీత కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శిగా రావుల వెంకట రమేష్ గౌడ్



**హనుమకొండ ప్రతినిధి, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(టిపిసిసి)కల్లుగీత కార్మిక విభాగం రాష్ట్ర కార్యదర్శిగా రావుల వెంకట రమేష్ గౌడ్ నియమితులయ్యారు .ఈ మేరకు టి పిసిసి కల్లు గీత కార్మిక విభాగం చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ శుక్రవారం గాంధీభవన్లో ఒక ప్రకటనలో తెలిపారు. గ్రేటర్ వరంగల్ 56 డివిజన్ గోపాల్పూర్ కు చెందిన రావుల వెంకట రమేష్ గౌడ్ వర్ధన్నపేట ఎమ్మెల్యే కె. ఆర్. నాగరాజు కి అత్యంత సన్నిహితులు. తనకు ఈ అవకాశం కల్పించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి కి టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, ఎఐసిసి నేత కత్తి వెంకటస్వామి గౌడ్, డి సి సి బి చైర్మన్ మార్నేని రవీందర్ రావు,బీ.సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ గౌడ్ ,రాష్ట్ర ఓబిసి కోఆర్డినేటర్ బండారి జనార్దన్ గౌడ్,కూనూరి రంజిత్ గౌడ్‌కు వెంకట రమేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**హనుమకొండ ప్రతినిధి, 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఘనపూర్ మండలం తానేదారిపల్లి గ్రామ పాస్టర్ గంధమాల ఆనందం అనారోగ్యం తో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొని, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వారి భౌతికా యానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఘనపూర్ మండల కేంద్రం లో ఇటీవల రైలు ప్రమాదంలో రెండు కాళ్ళు కోల్పోయిన సాంబారి శ్రీనివాస్ ను పరామర్శించి వారికి ధైర్యం చెప్పి వారి కుటుంబానికి అండ గా ఉంటామన్నారు. ఇటీవల అనారోగ్యం తో మరణించిన కొలిపాక అహల్య చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే వెంట స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో భారీ వర్షాలు.. వేర్వేరు ఘటనల్లో పది మంది మృత్యువాత..

**హైదరాబాద్,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోని పలు జిల్లాల్లో ఆదివారం సాయంత్రం ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. ఈదురుగాలులకు పలుచోట్ల చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. దాంతో పలుచోట్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం నెలకొన్నది. వర్షాలకు వేర్వేరు ఘటనల్లో పది మంది మృతి చెందారు. దీంతో మృతుల కుటుంబాల్లో విషాదం అలుముకున్నది. నాగర్ కర్నూలు జిల్లాలో ఆదివారం వర్షం కురిసింది. తాడూరు మండలం ఇంద్రకల్ గ్రామ శివారులో షెడ్ నిర్మాణంలో ఉండగా.. సాయంత్రం వర్షానికి గోడ కూలిపోయింది. ఈ ఘటనలో నలుగురు మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.మృతుల్లో కోళ్ల ఫామ్ యజమానితో పాటు అతని కుమార్తె, ఇద్దరు కూలిలో చనిపోయారు. మృతులను కోళ్లఫామ్ యజమాని మల్లేశ్ (40), అతని కూతురు అనూష (10), కూలీలు



చెన్నమ్మ, రాము మృతి చెందారు. కూలీలు చెన్నమ్మ, రాము స్వస్థలం పెద్దకొత్తపల్లి మండలం ముష్టిపల్లి. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు చోటు చేసుకున్నాయి. మృతదేహాలను జిల్లా ఆసుపత్రికి తరలించారు. అలాగే, తెలకపల్లిలో పిడుగుపాటుకు ఓ బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. నందివడ్డెమాన్ గ్రామంలోనూ ఓ వ్యక్తి మృతి చెందాడు. మరో వైపు నాగర్‌కర్నూల్, పాలెం, బిజినేపల్లి, తిమ్మాజిపేట, చెన్నపురావుపల్లి, కల్వకుర్తి, పదర, పెద్దూరు, తూడుకుర్తిలాంటి పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిశాయి.ఇదిలా ఉండగా.. కీసరలో ఈదురుగాలులకు చెట్లకొమ్మలు విరిగిపడ్డాయి. ఈ ఘటనలో ఇద్దరు మృతి చెందారు. తిమ్మాయిపల్లి నుంచి షామీర్‌పేట వెళ్లేదారిలో చెట్టు విరిగిపడింది. దాంతో రాంరెడ్డి, ధనుంజయరెడ్డి అనే ఇద్దరు మృతి చెందారు. రాంరెడ్డి సంఘటనా స్థలంలోనే ప్రాణాలు విడువగా.. చికిత్స పొందుతూ ధనుంజయరెడ్డి కన్నుమూశాడు. మృతుల స్వస్థలం యాదాద్రి జిల్లా బొమ్మల రామారంగా గుర్తించారు. సిద్దిపేట జిల్లాల్లోనూ వర్షాలకు గోడకూలి మరో ఇద్దరు ప్రాణాలు వదిలారు. ములుగు మండలం క్షీరసాగర్‌లో కోళ్లఫారం కోడకూలింది. ఇదే ఘటనలో మరో ముగ్గురికి గాయాలయ్యాయి.

# అధికారం చేతిలో ఉంది కదా అని చెప్పి గ్రామాలలో అరాచకాలు

**మహబూబాబాద్ జిల్లా, మే 26(పిసిడబ్ల్యూ న్యూస్)::** గూడూరు మండలం, కొంగిరిగిద్ద గ్రామ వాస్తువులు కూరపాటి రజిత భర్త కూరపాటి శ్రీనివాస్, వీరు గత 30 సంవత్సరాలుగా కొంగరిగిద్ద అనే గ్రామంలో నివసిస్తున్నారు. 20 సంవత్సరాల క్రితం ఒకరి దగ్గర ఇంటి స్థలం కొనుక్కొని ఇల్లు కట్టుకున్నారు. దక్షిణ దిక్కు ఆంజనేయస్వామి దేవాలయమునకు రోడ్డు కలదు. కానీ పడమర ఉన్న పెనక అయిలయ్య అనే ప్రైమరీ పాఠశాల కొంగరిగిద్ద గ్రామ ప్రధానోపాధ్యాయులు నా ఇంటి నుండి గూడూరు వెళ్లే రోడ్డు వరకు నేను సొంతంగా కొనుక్కున్న రోడ్డు అని కూరపాటి రజిత కుటుంబాన్ని బెదిరింపులకు పాల్పడుతున్నారు. అట్టి విషయాన్ని కూరపాటి రజిత కుటుంబ సభ్యులు ఇంటి ముందు ధర్నా చేసి మీడియాతో ఇలా వివరించారు. నేను కూరపాటి రజిత మేము ఇంటి జాగా కొనేటప్పుడు దక్షిణ దిక్కున రోడ్డు ఉంది అని ప్రధానోపాధ్యాయులు ఏలయ్య సారు నోటరీ దస్తావేజులో రాశారు. కానీ ఇప్పుడు మాట మార్చి మా కుటుంబ సభ్యులను కొడతామని బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అదే కాకుండా మా ఇంటి తలుపు ముందు కంచే వేసి మమ్మల్ని కొట్టడానికి వస్తున్నారు. మాకు ప్రధాన ఉపాధ్యాయులు, సబ్- ఇన్స్పెక్టర్ ఫ్యామిలీతో ప్రాణహాని ఉంది. ఈ విషయాన్ని పెద్దమనుషలతో చర్చించగా పెద్దమనుషలు న్యాయమైన పరిష్కారం చూపించారు కానీ దానికి ప్రధానోపాధ్యాయులు ఏలయ్య గారి అన్నయ్య పినక వెంకటరాములు పోలీస్ డిపార్ట్మెంట్ ఖమ్మంలో పని చేయడం వలన, మా అన్న పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మీరు ఏం చేసుకుంటారో చేసుకోండి అని మా కుటుంబ సభ్యుల్ని భయభ్రాంతులకు గురిచేసి గొడ్డలితో కొట్టడానికి పైకి వస్తున్నారు. గ్రామ పెద్ద వీరస్వామి దొర, జంపయ్య పటేల్ మాట్లాడుతూ ఈ రోడ్డు గత 60 సంవత్సరాలుగా దేవస్థానానికి చెందినది. ఈ రోడ్డు ఎవరి సొత్తు కాదు అందరూ నడవవచ్చు. అనే పదిమందిలో తీర్మానం చేసినం. కానీ ప్రధానోపాధ్యాయులు, సబ్ -ఇన్స్పెక్టర్ కుటుంబ సభ్యులు మా మాట ధిక్కరించి పెద్దమనుషలని చూడకుండా, రజిత ఫ్యామిలీని మా కళ్ళ



ముందే భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. పై రోడ్డు విషయం తీర్మానం చేసిన పెద్ద మనుషులు కూరపాటి మల్లయ్య, నర్సయ్య, బాబు,సమ్మయ్య,ఎండీజాఫర్, చింటు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

# పట్టభద్రుల ఉప ఎన్నికల పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు సిద్ధం

**- కలెక్టర్ సీక్తా పట్నాయక్**

**హనుమకొండ ప్రతినిధి, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ సోమవారం ఉదయం 8 నుండి సాయంత్రం 4 గంటల వరకు జరుగుతుందని, ఇందుకు సంబంధించి అన్ని పోలింగ్ కేంద్రాలలో ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏర్పాట్లను పూర్తి చేసినట్లు హనుమకొండ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ఆదివారం హనుమకొండలోని కాకతీయ డిగ్రీ కళాశాలలో ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సంబంధించి పోలింగ్ కేంద్రాలకు తరలించే పోలింగ్ సామగ్రి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలను, ఇతర పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేస్తుండగా కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ పోలింగ్ కు సంబంధించి ఎన్నికల విధి నిర్వహణలో ఉన్న పీవోలు, ఏపీవోలు ఎన్నికల సంఘం నియమ నిబంధనలను పాటించాలన్నారు. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్ లను సీల్, స్టిక్కరింగ్ అంటించడం జాగ్రత్తగా చేయాలన్నారు. ఈవీఎంల మాదిరిగానే వీటికి కూడా ప్రోటోకాల్ ఉంటుందన్నారు. భారత ఎన్నికల సంఘం ఇచ్చిన వయోలెట్ రంగు పెన్నులను మాత్రమే బ్యాలెట్ పేపర్లో మార్క్ చేయడానికి ఉపయోగించాలన్నారు. వేరే ఇంకు పెన్నులను వాడితే ఓటు చెల్లదని పేర్కొన్నారు. సెక్టార్ అధికారులు ఈసీఐ సూచించిన విధంగా అదనంగా ఇంకు పెన్నులను కలిగి ఉండాలన్నారు. పోలింగ్ ముగిసిన అనంతరం పోలింగ్ అధికారులు సిబ్బంది రిసెప్షన్ కేంద్రానికి వచ్చి పోలింగ్ సంబంధించిన మెటీరియల్, బ్యాలెట్ బాక్స్ లను అందజేయాలన్నారు. సెక్టార్ అధికారులు, సీనియర్ అధికారులు, ఏఆర్వోలతో కలిసి బ్యాలెట్ బాక్సులు,






ఇతర పోలింగ్ సామగ్రిని నల్గొండ లోని స్ట్రాంగ్ రూముకు పోలీసు భద్రత మధ్య చేరవేస్తారని అన్నారు. పోలింగ్ రోజున ఏవైనా సందేహాలు తలెత్తితే ఎన్నికలకు సంబంధించిన కంట్రోల్ రూమ్ లో సీనియర్ అధికారులతో మాట్లాడి సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. పోలింగ్‌ను ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంతంగా నిర్వహించేందుకు ఎన్నికల అధికారులు సిబ్బంది కృషి చేయాలన్నారు. హనుమకొండ జిల్లాలో మొత్తం 67 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 43, 729 మంది పట్టభద్రులైన ఓటర్లు ఉన్నారని అన్నారు. వీరిలో 25, 739 మంది పురుష ఓటర్లు, 17, 990 మంది మహిళా ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కె. నారాయణ, వెంకటేష్, డీఈవో డాక్టర్ అబ్దుల్ హై, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు..

### రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం



**నల్గొండ జిల్లా,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** నల్గొండ జిల్లా విష్ణుపురం వద్ద గూడ్స్ రైలు పట్టాలింది. దీంతో సికింద్రాబాద్-గుంటూరు మార్గంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్నది. ప్రస్తుతం ట్రాక్ పునరుద్ధరణ పనులు కొనసాగుతున్నాయి. పట్టాలు తప్పిన బోగీలను ట్రాక్‌పై తెచ్చేందుకు గుంటూరు నుంచి ప్రత్యేక ట్రెయిన్‌ను అధికారులు తెప్పిస్తున్నారు. గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో పలు రైళ్ల రాకపోలకు అంతరాయం కలుగుతున్నది. మిర్యాలగూడ రైల్వేస్టేషన్లలో శబరి ఎక్స్‌ప్రెస్ రైలు మూడు నాలుగు గంటలుగా నిలిచిపోయింది. జన్మభూమి ఎక్స్‌ప్రెస్ పిడుగురాళ్లలో ఆగిపోయింది. గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో పలు రైళ్లను దక్షిణ మధ్య రైల్వే దారి మళ్లించింది. మరికొన్ని రైళ్ల సమయాల్లో మార్పులు చేసింది. విజయవాడ-లింగంపల్లి రైలు వేళ్లలో మార్పులు చేస్తూ నిర్ణయం తీసుకున్నది. గంట ఆలస్యంగా విజయవాడ-లింగంపల్లి ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ నడువనున్నది. ఫలక్‌నుమా, విశాఖ ఎక్స్‌ప్రెస్ రైళ్లు దారి మళ్లించింది. పగిడిపల్లి, ఖాజీపేట, వరంగల్, కొండపల్లి మీదుగా విజయవాడకు మళ్లించింది.

## నాగర్‌కర్నూల్ జిల్లాలో తీవ్ర విషాదం..

### రేకుల షెడ్డు కూలి నలుగురు మృతి



**నాగర్‌కర్నూల్,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** నాగర్‌కర్నూల్ జిల్లాలో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఇల్లు కూలి నలుగురు మృత్యువాత పడ్డారు. ఈ విషాదకర సంఘటన తాడూరు శివారులో ఆదివారం చోటు చేసుకుంది. అకస్మాత్తుగా కురిసిన భారీ వర్షానికి నిర్మాణంలో ఉన్న ఓ రేకుల షెడ్డు కూలి నలుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు కూలీలు, ఇంటి యజమాని మల్లేష్, పదేండ్ల చిన్నారి ఉన్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా,రాష్ట్రంలో పలుచోట్ల ఈదురుగాలులు బీభత్సం సృష్టించాయి. ఉరుము లు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. పలుచోట్ల రహదారి పై చెట్లు విరిగిపడ్డాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది.

## సంగారెడ్డి జిల్లాలో విషాదం.. భవనంపై నుంచి పడి మేస్త్రీ మృతి

**సంగారెడ్డి,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న భవనంపై నుంచి పడి ఓ మేస్త్రీ మృతి చెందాడు. ఈ విషాదకర సంఘటన పటాన్‌చెరులో ఆదివారంచోటు చేసుకుంది. భవనానికి ప్లాస్టరింగ్ చేస్తుండగా ఏడో అంతస్తు నుంచి జారిపడి బెంగాల్‌కు చెందిన మమ్జుల్ షేక్(33) అనే మేస్త్రీ అక్కడిక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కొమురవెల్లి 'మల్లన్న'ను దర్శించుకున్న భక్తులు

**చేర్యాల,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి క్షేత్రంలో ఆదివారం భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారిని సుమారు 20 వేల మందికి పైగా భక్తులు ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నట్లు ఆలయ ఈవో ఏ.బాలాజీ తెలిపారు. శనివారం సాయంత్రం నుంచే కొమురవెల్లికి చేరుకున్న భక్తులు ఆదివారం స్వామి వారిని దర్శించుకోవడంతో పాటు అభిషేకాలు, పట్నాలు, అర్చన, ప్రత్యేక పూజలు, ఒడి బియ్యం, కేశఖండన, గంగరేగు చెట్టు వద్ద ముడుపులు కట్టడం వంటి మొక్కులు చెల్లించుకున్నారు. రికొందరు భక్తులు స్వామి వారి నిత్య కల్యాణోత్సవంలో పాల్గొన్నారు. అలాగే కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తిశ్రద్ధలతో బోనం తయారు చేసి మొక్కులు తీర్చుకున్నారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు,కోడెల స్థంబం వద్ద కోడెలు కట్టి పూజలు నిర్వహించారు.



# ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు**




**హనుమకొండ ప్రతినిధి, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు(సోమవారం) జరగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ శాసన మండలి ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మెన్ డా. బొమ్మర బోయిన కేశవులు తెలిపారు. ఆదివారం వరంగల్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మొన్నటి వరకు అసెంబ్లీ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు జరిగాయని ప్రస్తుతం ఉమ్మడి నల్గొండ – వరంగల్– ఖమ్మం శాసన మండలి పట్టభద్రుల ఎన్నికలు సోమవారం జరుగుతున్నందున ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకునీ వంద శాతం ఓటింగ్ నమోదు చేయాలన్నారు.వివిధ వర్గాలు ప్రభుత్వం తమ అభివృద్ధి కి తగిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటుంటారు. రైతులు గిట్టుబాటు ధర కావాలని, నిరుద్యోగులు ఉద్యోగాలు రావాలని, యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని ఇలా ఎవరికి వారు ఎన్నో కలలు కంటుంటారు. వారి కలలు సాకారం కావాలంటే మంచి నాయకులు కావాలి. మంచి నాయకులు కావాలంటే ఓటర్లు తప్పనిసరిగా వంద శాతం ఓటు హక్కు వినియోగించుకుని మంచి నాయకులను ఎన్నుకోవాలని తెలిపారు. ఈ ఎన్నికలలో ప్రజాస్వామ్య పరిరక్షణకు యువత, చదువుకున్నవారు నడుం బిగించి ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాలలో కొంత మంది చదువుకున్నవారు ఉద్యోగులు ఓటింగ్ కు దూరంగా ఉంటున్నారు. ఫలితంగా ఓటింగ్ శాతం తగ్గుతున్నది. ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనది. ఎన్నికలలో మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలి. ఒక వేళ అభ్యర్థులు ఎవరూ నచ్చని పక్షంలో నోటాకు ఓటు వేయాలి తప్ప ఎట్టి పరిస్థితుల్లో ఓటు హక్కు ను వేయకుండా వృధా చేయవద్దు. ఎన్నికల సంఘం పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసింది. ఓటర్లుగా మనం భాధ్యతగా ఓటు వేసి మన కర్తవ్యాన్ని నిర్వహించాలి. ఓటు హక్కు పొందడం ఎంత ముఖ్యమో ఓటు వేయడం అంతే ముఖ్యం. పోటీ చేసే అభ్యర్థుల ఎవరూ నచ్చని పక్షంలో నోటా కు ఓటు వేయాలి తప్ప ఓటును విస్మరించవద్దు అని సూచించారు. ఈ నెల 27న ఎన్నికలు ఉండటంతో ఇంట్లో ఉండకుండా తప్పనిసరిగా పోలింగ్ స్టేషనుకు వెల్లి బ్యాలెట్ పేపర్లో ఓటు వేయాలి. అతిథిగా విచ్చేసిన కన్నెబోయినా ఉషా రాణి మాట్లాడుతూ.. శాసన మండలి ఎన్నికలలో ఓటు హక్కు ఉన్న ప్రతి మహిళా తప్పనిసరిగా తమ ఓటు ను వినియోగించుకుని ఓటింగ్ శాతం పెంచాలన్నారు. ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తప్పని సరిగా ఓటు హక్కు ను వినియోగించుకుని మంచి నాయకులను చట్ట సభలకు పంపాలని విజ్ఞప్తి చేశారు.సమాచార హక్కు పరిరక్షణ సమితి జాతీయ చైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు, రాష్ట్ర కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి లను ఘనంగా సత్కరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా సమాచార హక్కు పరిరక్షణ సమితి కో–ఆర్డినేటర్ గాడిపల్లి మధు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దూడల సాంబయ్య, జయసింగ్ రాథోడ్, సోమ రాంమూర్తి, సాయిని నరేందర్, చాపర్తి కుమర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలి మౌన పోరాటం...

**చెన్నారావుపేట, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రియుడి ఇంటి ముందు ప్రియురాలు బైఠాయించి ఆందోళన చేపట్టిన సంఘటన చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన యువతి ఇదే గ్రామానికి చెందిన మజ్జిగ అన్వేష్ అనే యువకుడిని ప్రేమించింది. సుమారు 8 సంవత్సరాల నుండి వీరి మధ్య ప్రేమాయణం కొనసాగుతుంది. ప్రేమించి పెళ్లి చేసుకుంటానని మోసం చేసి యువకుడు కొద్ది నెలల నుండి మరో యువతి మోజులో పడి నిర్లక్ష్యం చేస్తూ పెళ్లి చేసుకోమంటే రేపు మాపు అంటూ దాటవేస్తూ తప్పించుకుంటున్నాడని బాధిత యువతి వాపోయింది. చిన్నప్పుడే తండ్రిని కోల్పోయానని తల్లి, సోదరి తో కలిసి ఉంటున్నానని ప్రేమ పేరుతో 8 సంవత్సరాలు తిప్పుకున్నాడని, కలిసి అనేక చోట్లకు తిరిగామని, తీరా వివాహం చేసుకోమంటే మాట మారుస్తూ మొహం చాటేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది.పెద్ద మనుషుల సమక్షంలో మాట్లాడతానని యువకుడు అన్వేష్ ఆదివారం వచ్చి తిరిగి మూడు నెలల సమయం కావాలంటూ దాట వేస్తున్నాడని మరో యువతి మోజులో పడడంతో నా బతుకు ఆగమైందని, ప్రియుడు అన్వేష్ తోనే పెళ్లి చేయాలని కోరుతూ ఆదివారం ప్రియుడి ఇంటి ముందు యువతి బైఠాయించి ఆందోళనకు దిగింది.తండ్రి లేని నాకు న్యాయం చేయాలని అతనితోనే పెళ్లి జరిపించాలని వివాహం చేసే వరకు ఇక్కడి నుంచి కదిలే ప్రసక్తే లేదని యువతి రోదిస్తూ కూర్చుంది. విషయం తెలుసుకున్న మహిళా సంఘాలు ఆందోళన చేస్తున్న యువతికి మద్దతు తెలిపారు. ప్రేమ పేరుతో యువతిని మోసం చేయడం సరైన పద్ధతి కాదని పెళ్లి చేసుకునే వరకు యువతి బాధ్యత మీదేనని యువకుడి తల్లిదండ్రులతో మహిళలు



ఆందోళనకు దిగారు. యువతికి న్యాయం జరిగేవరకు అండగా ఉంటామని వివిధ సంఘాల వారు మద్దతు తెలిపారు.

# మోడీ ముజ్రా డాన్స్ వ్యాఖ్యలపై ఖర్గే ఆగ్రహం

**సాసారామ్,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాన మంత్రి నరేంద్రమోడీ విపక్ష నేతలను ఉద్దేశించి చేసిన 'ముజ్రా ' డాన్స్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. బీహార్ ప్రజలను మోడీ అవమానిస్తున్నారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ నేత, మహాఘట్ బంధన్ అభ్యర్థి మనోజ్‌కుమార్ తరఫున బీహార్ లోని సాసారామ్ లోక్‌సభ నియోజక వర్గంలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఖర్గే మాట్లాడుతూ , ముజ్రా డాన్స్ ఇక్కడే జరిగినట్టు ప్రధాని మాట్లాడడం బీహార్ ప్రజలను మోడీ అవమానించడమేనని వ్యాఖ్యానించారు.శుక్రవారం నాడు బీహార్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో మోడీ ముజ్రా వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ తనను తాను ఒక మాస్టర్ (తీస్మార్‌ఖాన్) అనుకుంటున్నారని, చాలా తప్పుడు అభిప్రాయంలో ఆయన ఉన్నారని, ప్రజలే మాస్టర్లని, ఆయన ఒక నియంత అని ఖర్గే విమర్శలు గుప్పించారు. మోడీ మూడోసారి ప్రధాన మంత్రి అయితే ప్రజల గొంతు అణచి వేస్తారని హెచ్చరించారు. ఈ ఎన్నికలు ప్రజలకు , మోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలని, రాహుల్‌కు మోడీకి మధ్య జరుగుతున్న ఎన్నికలు ఎంతమాత్రం కావని,ఖర్గే తెలిపారు. ప్రధాని సంపన్నులను అక్కున చేర్చుకుంటారే కానీ పేద ప్రజలను కాదని అన్నారు.బీహార్ లోని సాసారామ్ , నలందా, పాట్నా, సాహిబ్, పాటలీపుత్ర , ఆగ్రా, బక్సర్, కరకాట్, జెహ్నాబాద్ లోక్‌సభనియోజకవర్గాల్లో జూన్1న ఏడవ విడత ఎన్నికల్లో భాగంగా పోలింగ్ జరగనుంది.




# కిడ్నాప్ కేసులో ఇద్దరి అరెస్ట్

**పరకాల, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** పులిగిల్ల గ్రామానికి చెందిన మైనర్ బాలిక కిడ్నాప్ కేసులో ఆదివారం పరకాల పోలీస్ స్టేషన్ లో ఇద్దరిని అరెస్టును పోలీసులు ప్రదర్శించారు. వీరు 23.5.2024 రోజు ఉదయం అందాల 11:30 గంటల సమయంలో ఆటో లో పులిగిల్లకు వెళ్లి అమ్మాయిని ఎక్కించి కెళ్ళి పెళ్లి చెసుకుందామని హైదరాబాద్, హనుమకొండ తిరిగి అదే ఆటోలో తిరిగి పర్కాలకు వస్తుండగా పరకాల అంబేద్కర్ జంక్షన్ వద్ద పోలీసులు కిడ్నాప్ చేసిన వ్యక్తి బంది దీక్షిత్ ఎతండ్రి రాజు వయసు 26 కులం గౌడ వృత్తి ఆన్లైన్ షాప్ ఎఊరు చల్లగరిగ గ్రామం చిట్యాల మండలం జయశంకర్ భూపాలపల్లి జిల్లా, ఆటో డ్రైవర్ సంఘ కుమారస్వామిఎ తండ్రి రాజయ్య వయసు 44 సంవత్సరాలు కులం యాదవ వృత్తి ఆటో డ్రైవర్ఎ ఊరు చల్లగరిగే గ్రామం మండలం చిట్యాల జిల్లా జయశంకర్ భూపాలపల్లి గా గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని విచారించగా ఒప్పుకోవడం జరిగిందని, వెంటనే వారిని అరెస్టు చేసి రిమాండ్ కోసం కోర్టుకు హాజరు పరచడం జరిగిందని పోలీసులు తెలిపారు.




# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు





**హనుమకొండ ప్రతినిధి, మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):** హాసన్‌పర్తి మండల పరిధిలోని జయగిరి గ్రామానికి చెందిన కౌసల్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, ఈ విషయం తెలుసుకుని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట నరసింహారెడ్డి పిఎసిఎస్ చైర్మన్ బిల్లా ఉదయ్ రెడ్డి, వైస్ ఎంపీపీ రత్నాకర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తంగేళ్లపల్లి తిరుపతి, జయగిరి గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# కెసిఆర్ ఆదేశాలతోనే బిఎస్పీ నుంచి బిఆర్ఎస్‌లో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**- కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లురవి**



**హైదరాబాద్,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**కెసిఆర్ ఆదేశాల మేరకే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బిఎస్పీ నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరారని, ఈ విషయం అందరికీ తెలుసని కాంగ్రెస్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లురవి ఆరోపించారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కొల్లాపూర్, అచ్చంపేటను కల్లోలిత ప్రాంతంగా ప్రకటించాలని అంటున్నారని మల్లురవి మండిపడ్డారు. ఈ విషయంలో ఆర్ఎస్ వ్యాఖ్యలు ఖండిస్తున్నానన్నారు. వాస్తవ పరిస్థితులు తెలుసుకోకుండా మాట్లాడుతు న్నారని ఆయన ఫైర్ అయ్యారు. అనంతపురంలో ఎస్పీగా ఉన్నప్పుడు పరిటాల రవి హత్య జరిగిందని, అప్పుడు నీ మీద చర్యలు తీసుకుందా అప్పటి ప్రభుత్వం అని మల్లురవి ప్రశ్నించారు. బుల్డోజర్‌తో కొల్లాపూర్‌లో ఇళ్లు కూల్చుతున్నారని ఆర్ఎస్‌పి ఆరోపిస్తున్నాడని, బుల్డోజర్‌లకు కాంగ్రెస్ వ్యతిరేకం అని మల్లురవి పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఎస్పీగా ఉన్నప్పుడు బడుగు, బలహీన వర్గాల పిల్లల్ని కాల్చి చంపిన చరిత్ర నీది అంటూ ఆర్ఎస్‌పై మల్లురవి మండిపడ్డారు.

# గుడ్ వే ఫౌండేషన్ ఆశ్రమంలో నలుగురు యువకులు అదృశ్యం

**జవహర్‌నగర్,మే 26 (పిసిడబ్ల్యూ న్యూస్):**గుడ్ వే ఫౌండేషన్ ఆశ్రమంలో నలుగురు యువకులు అదృశ్యమయ్యారు . ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి దమ్మాయిగూడలో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. దమ్మాయిగూడలోనిఎల్ఎన్ఆర్‌కాలనీలో బోడ విజయ్‌కుమార్ గుడ్ వే ఫౌండేషన్‌ను నిర్వహిస్తున్నారు. గత 3 సంవత్సరాల నుంచి ఆశ్రమం నడిపిస్తూ మద్యం, డ్రగ్స్‌కు బానిసైన యువకులకు చికిత్సను అందిస్తున్నారు.నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన యువకులు 15 రోజుల క్రితం మహ్మద్ అలీ(21), సయ్యద్ ఖలీల్(35), 45 రోజుల క్రితం అబుబాకర్(21), 3 నెలల క్రితం అబ్రార్ అలీ(26) ఆశ్రమంలో చేరారు. ప్రతి రోజు వీరికి మద్యపానానికి దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తూ, చైతన్యం చేస్తున్నారు. ఈ నెల 24 ఆశ్రమంలో ఎవరికి చెప్పకుండా కిచెన్ నుంచి బయటకు వెళ్లిపోయి ఇంత వరకు రాలేదు. దీంతో వారి ఆచూకీ కోసం చుట్టుపక్కల, బంధువుల వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు ఆశ్రమ నిర్వాహకుడు విజయ్‌కుమార్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# నేనేమీ గాయపడలే.. రిస్క్ వద్దనే వైదొలిగా




భారత స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా తాను గాయపడినట్టు వస్తున్న వార్తలకు చెక్ పెట్టాడు. గాయం కారణంగానే 'ఒస్ట్రవా గోల్డెన్ స్పైక్ అథ్లెటిక్స్ మీట్స్' నుంచి వైదొలిగానే ప్రచారంలో నిజం లేదని అన్నాడు. తానేమీ గాయపడలేదని, రిస్క్ తీసుకోవద్దనే ఉద్దేశంతోనే టోర్నీ నుంచి తప్పుకున్నాని ఈ ఒలింపియన్ వెల్లడించాడు.దాంతో, అభిమానులు 'హమ్మయ్యా' అని ఊపిరి పీల్చుకున్నారు. ఒస్ట్రవా గోల్డెన్ స్పైక్ అథ్లెటిక్స్ మీట్స్ నిర్వాహకులు ఆదివారం చోప్రా గాయపడ్డాడని, అతడు అతిథిగా ఈ టోర్నీలో పాల్గొంటాడని ఓ ప్రకటన విడుదల చేశా రు. ఆ కాసేపటికే నీరజ్ తన గైర్హాజరీపై క్లారిటీ ఇచ్చాడు.'నేను మళ్లీ గాయపడలేదు. మరో నెల రోజుల్లో ఒలింపిక్స్ ఉన్నందున రిస్క్ తీసుకోవద్దనే ఆలోచనతోనే ఒస్త్రవా గోల్డెన్ స్పైక్ అథ్లె టిక్స్ మీట్స్ పోటీలకు దూరమయ్యా. పాత గాయం నుంచి పూర్తిగా కోలుకున్నాక మళ్లీ పోటీ ల్లో పాల్గొంటా' అని నీరజ్ తెలిపాడు. నిరుడు ఆసియా క్రీడల్లో స్వర్ణం, ఈ ఏడాది డైమండ్ లీగ్‌లో పసిడితో ప్రకంపనలు సృష్టించాడు. ఒలింపిక్స్‌లోనూ రికార్డు బద్దలు కొట్టాలనే కసితో ఉన్నాడు.

# స్టార్క్ వికెట్ల వేట.. మిడిలార్డర్‌పైనే ఆశలన్నీ




చెపాక్‌లో జరుగుతున్న ఫైనల్లో మిచెల్ స్టార్క్ బుల్లెట్ బంతులతో సన్‌రైజర్స్ బ్యాటర్లను వణికిస్తున్నాడు. ప్రతి బంతికి వికకెట్ తీసేంతలా బౌలింగ్ చేస్తున్న అతడు తొలి ఓవర్లోనే అభిషేక్ శర్మ(2)ను బౌల్డ్ చేసి కమిన్స్ సేనకు షాకిచ్చాడు. ఆ తర్వాత మరోసారి బంతి అందుకున్న అతడు క్రీజులో కుదురుకున్న రాహుల్ త్రిపాఠి(9)ని బోల్తా కొట్టించాడు.అంతే.. 21 పరుగులకే హైదరా బాద్ మూడో వికెట్ కోల్పోయింది. ప్రస్తుతం ఎడెన్ మర్క్‌రమ్(15), తెలుగబ్బాయి నితీశ్ కుమార్ రెడ్డి (8) ఆడుతున్నారు. వైభవ్ ఆరోరా వేసిన ఆరో ఓవర్ల్ మర్క్‌రమ్ వరుసగా రెండు ఫోర్లు, నితీశ్ ఒకసిక్సర్ బాదారు. దాంతో పవర్ ప్లేలో హైదరాబాద్ మూడు వికెట్ల నష్టానికి 40 రన్స్ కొట్టింది.

# టైటిల్ పోరులో సింధుకు మరో ఓటమి.. మాలేషియా మాస్టర్స్ ఫైనల్‌లో పరాజయం

రెండుసార్లు ఒలింపిక్స్ పతకాలు నెగ్గిన భారత స్టార్ షట్లర్ పీవీ సింధుకు గడిచిన రెండేళ్లుగా టైటిల్ పోరులో నిరాశే ఎదురవుతోంది. తాజాగా మలేసియా మాస్టర్స్ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో కూడా సింధుకు నిరాశే మిగిలింది. చైనా షట్లర్ వాంగ్ జీయీ చేతిలో సింధు 21-16, 5-21, 16-21 తేడాతో ఓటమిపాలైంది. తొలి సెట్‌లో ఆద్యంతం ఆధిపత్యం కనబర్చిన సింధు.. ఆ తర్వాత రెండో, మూడో సెట్‌లలో చతికిలపడింది.ముఖ్యంగా రెండో సెట్‌లో 5-21 పాయింట్ల భారీ వ్యత్యాసంతో వెనుకబడింది. సింధు తప్పిదాలను వాంగ్ జీయీ చక్కగా ఉపయోగించుకుంది. తొలి సెట్‌లో తిరుగులేని ఆధిపత్యం కనబర్చిన సింధు.. రెండో సెట్‌లో అదే ఊపును కొనసాగించలేకపోయింది. ఇక మూడో సెట్‌ను సింధు దూకుడుగా ఆరంభించినా తర్వాత వాంగ్ జీయీ అద్భుత రీతిలో పుంజుకుంది.వాంగ్ జీయీ చక్కటి ప్లేస్‌మెంట్లు, షాట్లతో రెండు, మూడో సెట్‌లను సొంతం చేసుకుంది. దాంతో మరో రెండు నెలల్లో ఆరంభంకానున్న పారిస్ ఒలింపిక్స్‌కు ముందు మలేసియా మాస్టర్స్ గెలిచి ఆత్మవిశ్వాసాన్ని కూడగట్టుకోవాలని భావించిన సింధుకు నిరాశే మిగిలింది.




# న్యూయార్క్ వెళ్లని కోహ్లీ.. ఆ మ్యాచ్‌కు దూరమైనట్టేనా..?




టీ20 వరల్డ్ కప్ కోసం భారత జట్టు న్యూయార్క్‌లో వాలిపోయింది. ఈ ఏడాది అయినా ఐసీసీ ట్రోఫీ గెలవాలనే కసితో ఉన్న టీమిండియా మెగా టోర్నీకి ముందు ఏకైక వామప్ మ్యాచ్ ఆడనుంది. అయితే.. జూన్ 1న బంగ్లాదేశ్‌తో జరిగే వామప్ మ్యాచ్‌కు స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీ దూరమయ్యే అవకాశముంది. ఎందుకంటే..? మే 25 రోహిత్ శర్మతో కలిసి వెళ్లిన వాళ్లలో కోహ్లీ లేడు. ఐపీఎల్ పదిహేడో సీజన్‌లో విరాట్ ప్రాతినిధ్యం వహిస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఎలిమినేటర్‌లోనే ఇంటిదారి పట్టింది. దాంతో, ఆ బాధ నుంచి విరాట్ ఇంకా తేరుకోలేదు. దాంతో, అతడు జట్టుతో కలిసేందుకు తనకు కొంత సమయం కావాలని భారత క్రికెట్ బోర్డును విరాట్ కోరాడట. అందుకు బీసీసీఐ కూడా అమోదం తెలిపినట్టు సమాచారం. రెండోసారి తండ్రైన కోహ్లీ కుమా రుడు 'అకాయ్'తోకొన్నిరోజులు గడిపి..మే 30న జట్టుతో కలిసే అవకాశముంది.

## ఫైనల్ ఆడేవాళ్లు మినహా..

ఐపీఎల్ ప్లే ఆఫ్స్ ముగియడంతో ఫైనల్ ఆడే భారత క్రికెటర్లు తప్ప మిగతావాళ్లంతా మే 25 శనివారమే అమెరికా ఫ్లైట్ ఎక్కేశారు. హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్‌తో పాటు కెప్టెన్ రోహిత్ శర్మ, రిషభ్ పంత్, శివం దూబే, కుల్దీప్ యాదవ్, సిరాజ్‌లు న్యూయార్క్ చేరుకున్నారు. టీమిండియా జూన 1 న బంగ్లాదేశ్‌తో వామప్ మ్యాచ్ ఆడనుంది. ఆ మ్యాచ్‌కు విరాట్ దూరం కానున్న నేపథ్యంలో అతడి స్థానంలో ఎవరిని ఆడిస్తారు? అనే ఫ్యాన్స్ ఆసక్తిగా ఉన్నారు. జూన్ 1న ఆరంభ వేడుకలతో వరల్డ్ కప్ టోర్నీ షురూ కానుంది.

# 'మిస్సవుతున్నా బాబా'.. ఎక్స్‌లో సచిన్ హృద్యమైన పోస్ట్



భారత లెజెండరీ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ తన తండ్రి రమేశ్ టెండూల్కర్‌ను గుర్తు చేసుకుంటూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ఒక హృద్యమైన పోస్ట్ పెట్టాడు. ఆదివారం (మే 26న) రమేశ్ టెండూల్కర్ 25వ వర్ధంతి నేపథ్యంలో ఆయనను తలుచుకుంటూ 'నేను మిమ్మల్ని మిస్సవుతున్నా బాబా' అని సచిన్ తన ఎక్స్ పోస్టులో పేర్కొన్నాడు.'బాబా మమ్మల్ని వదిలి వెళ్లిపోయి 25 ఏళ్లు. ఇప్పుడు ఆయన పాత కుర్చీ దగ్గర నిలబడితే ఆయన ఇక్కడే ఉన్నట్లుగా అనిపిస్తున్నది. బాబా మరణించినప్పుడు నాకు కేవలం 26 ఏళ్లు. ఇప్పుడు 51 ఏళ్లు. నా జీవితంతోపాటు చాలా మంది ఇతరుల జీవితాలపై ఆయన ప్రభావం ఎంత ఉండేదో నేను స్పష్టంగా చూశాను. దాదాపు 43 ఏళ్ల తర్వాత ఆయన 25వ వర్ధంతి రోజున ఈ ప్రదేశాన్ని సందర్శించడం ఓ అపూర్వమైన భావోద్వేగాన్ని రేకెత్తిస్తోంది. ఆయన వివేకం, దయాగుణం ఇప్పటికీ నన్ను ఇన్‌స్పైర్ చేస్తున్నాయి. ప్రతి రోజూ నేను మిమ్మల్ని మిస్సవుతున్నా బాబా. మీరు నాలో నింపిన విలువలతోనే నేను జీవిస్తున్నానని భావిస్తున్నా బాబా' అని సచిన్ తన పోస్టులో పేర్కొన్నాడు.కాగా, సచిన్ టెండూల్కర్ 1999లో ఇంగ్లండ్‌లో వన్డే వరల్డ్ కప్ ఆడుతున్న సమయంలో ఆయన తండ్రి రమేశ్ టెండూల్కర్ మరణవార్త అందింది. దాంతో భారత్‌కు తిరిగి వచ్చిన టెండూల్కర్ అంత్యక్రియలు ముగిసన అనంతరం మళ్లీ ఇంగ్లండ్ వెళ్లాడు. కెన్యాతో జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేశాడు. సెంచరీ పూర్తవగానే సచిన్ బ్యాట్‌ను పైకెత్తి, ఆకాశం వైపు చూస్తే ఆ సెంచరీని తన తండ్రికి అంకితమిచ్చాడు.

# ఫైనల్ కోసం పిల్లలతో సహా చెన్నైకి బయలుదేరిన షారూఖ్‌ఖాన్..



ఐపీఎల్ ఫైనల్ మ్యాచ్ చూసేందుకు బాలీవుడ్ సూపర్‌స్టార్, కోల్‌కతా ఫ్రాంచైజీ యజమాని షారూఖ్ ఖాన్ ముంబై నుంచి చెన్నైకి బయలుదేరారు. ఇన్‌స్టాలో షేర్ చేసిన ఓ వీడియోలో షారూక్‌తోపాటు ఆయన కుటుంబసభ్యులు కూడా ముంబై ఎయిర్‌పోర్టు లోపలికి వెళ్తూ కనిపించారు. వారిలో షారూఖ్ పెద్ద కుమారుడు ఆర్యన్, కుమార్తె సుహానా, చిన్న కుమారుడు అబ్‌రామ్ ఉన్నారు.ఐపీఎల్ తొలి క్వాలిఫయర్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ విజయం సాధించడంతో టీమ్‌తో కలిసి షారూఖ్ ఖాన్ సంబరాలు చేసుకున్నారు. ఆ మరుసటి రోజు వడదెబ్బ తగిలి ఆస్పత్రిలో చేరారు. ఇప్పుడ కోలుకోవడంతో కుటుంబంతో కలిసి ఫైనల్ మ్యాచ్ చూసేందుకు చెన్నైకి బయ లుదేరారు. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో ఇవాళ సన్‌రైజర్స్ హైదరాబాద్ - కోల్‌కతా నైట్‌రైడర్స్ మధ్య ఫైనల్ మ్యాచ్ జరగనుంది.

# కోల్‌కతా లక్ష్యం 114

చెన్నై: ఐపిఎల్‌లో భాగంగా సన్ రైజర్స్ హైదరాబాద్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు 18.3 ఓవర్లలో 113 పరుగులు చేసి ఆలౌటైంది. కోల్‌కతా జట్టు ముందు 114 పరుగుల లక్ష్యాన్ని హైదరాబాద్ జట్టు ఉంచింది. హైదరాబాద్ బ్యాట్స్‌మెన్లు అభిషేక్ శర్మ(02), ట్రావిస్ హెడ్(0), రాహుల్ త్రిపాఠి(9) విఫలం కావడంతో ఆ జట్టు తక్కువ స్కోరు నమోదు చేసింది. 21 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. అక్కడి నుంచి ఏ బ్యాట్స్‌మెను మెరుగైన పరుగులు చేయకపోవడంతో తక్కువ స్కోరు చేయాల్సి వచ్చింది. హైదరాబాద్ బ్యాట్స్‌మెన్లు ప్యాట్ కమ్మిన్స్(24), ఎయిడెన్ మర్‌క్రమ్(20), హెన్రీచ్ క్లాసెన్(16), నితీశ్ రెడ్డి(13), , సాబాజ్ అహ్మద్(8), రాహుల్ త్రిపాఠి(9), అబ్దుల్ షామాద్(04), జయదేవ్ ఉనద్కత్(4), భువనేశ్వర్ కుమార్ (0 నాటౌట్) పరుగులు చేసి ఔటయ్యారు.

# కోల్‌కతా మురిసింది.. మూడోసారి టైటిల్ గెలిచింది..!

ఐపీఎల్-2024 టోర్నీ ఆసాంతం ఆధిపత్యం ప్రదర్శించిన కోల్‌కతా నైట్ రైడర్స్ ఫైనల్ మ్యాచ్‌లోనూ అదే ధోరణి ప్రదర్శించింది. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో జరిగిన తుది పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్ టీమ్‌ను చిత్తుగా ఓడించింది. ఏకపక్షంగా సాగిన మ్యాచ్‌లో 8 వికెట్ల తేడాతో సునాయాసంగా విజయం సాధించింది. బౌలింగ్, బ్యాటింగ్ విభాగాల్లో సంపూర్ణ ఆధిపత్యం ప్రదర్శించి ముచ్చటగా మూడోసారి టైటిల్‌ను ఒడిసిపట్టింది.టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న హైదరాబాద్ కెప్టెన్ ప్యాట్ కమిన్స్ తన నిర్ణయం ఎంతో తప్పో తెలుసుకోవడానికి ఎక్కువ సమయం పట్టలేదు. బౌలింగ్‌కు అనుకూలించిన పిచ్‌పై హైదరాబాద్ ఓపెనర్లు అభిషేక్ శర్మ (2), ట్రావిస్ హెడ్ (0) ఎక్కువ సేపు నిలువలేకపోయారు. ఇక, ఆ తర్వాత బ్యాటింగ్‌కు వచ్చిన రాహుల్ త్రిపాఠి (9), నితీష్ రెడ్డి (13), ఆదెల్ మార్‌క్రమ్ (20), షాబాజ్ అహ్మద్ (8), అబ్దుల్ సమద్ (4) వరుసగా వెనుదిరిగారు. కెప్టెన్ ప్యాట్ కమిన్స్ 24 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. హైదరాబాద్ టీమ్ 18.3 ఓవర్లలో 113 పరుగుల స్వల్ప స్కోరుకే ఆలౌటైంది. కోల్‌కతా బౌలర్లలో రస్సెల్ 3, స్టార్క్ 2, హర్షిత్ 2, అరోరా, వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ తలో వికెట్ తీశారు.114 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన కోల్‌కతా ఎలాంటి తడబాటూ లేకుండా బ్యాటింగ్ చేసింది. కోల్‌కతా బ్యాటింగ్ చూస్తే హైదరాబాద్ బ్యాటర్లు నిలబడలేకపోయిన పిచ్ అదేనా అని అనుమానం రాక మానదు. నరైన్ (6) త్వరగానే ఔటైనా మరో ఓపెనర్ గుర్బాజ్ (32 బంతుల్లో 39) రాణించాడు. వన్‌డౌన్ బ్యాట్స్‌మెన్ వెంకటేష్ అయ్యర్ (26 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్స్‌లతో 52 నాటౌట్) బౌండరీలతో విరుచుకుపడ్డారు. దీంతో కోల్‌కతా 10.3 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి 8 వికెట్ల భారీ తేడాతో గెలుపొందింది. ముచ్చటగా మూడోసారి టైటిల్ సాధించింది. హైదరాబాద్ బౌలర్లలో కమిన్స్, షాబాజ్ చెరో వికెట్ తీశారు.



## తండ్రిగా నేను గర్వపడే రోజు ఇది.. గౌతమ్‌తో మహేశ్‌బాబు ఎమోషనల్ స్టిల్



టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు ఎంత ప్రొఫెషనల్‌గా ఉంటాడో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. తన ఫ్యామిలీకి ఎంత ప్రాధాన్యం ఇస్తాడో.. సినిమాలకు కూడా అంత ప్రాధాన్యత ఇస్తాడు. స్టార్ యాక్టర్‌గా ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న మహేశ్ బాబు పుత్రోత్సాహంలో మునిగితేలుతున్నాడు. కుమారుడు గౌతమ్ ఘట్టమనేని గ్రాడ్యుయేషన్ పూర్తి చేశాడు.గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్న సందర్భంగా గౌతమ్‌తో కలిసి దిగిన ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు. నా హృదయం గర్వంతో ఉప్పొంగుతోంది. గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్నందుకు గౌతమ్ ఘట్టమనేనికి శుభాకాంక్షలు. రాబోయే చాప్టర్ రాసుకునేది నీదే. నువ్వు గతంలో కంటే మరింత ప్రకాశవంతంగా ఉండబోతున్నావని నాకు తెలుసు. నీ కలలను చేధిస్తూ వెళ్లు. నువ్వు ఎప్పుడూ ప్రేమింపబడతావని గుర్తుంచుకో.. అంటూ భావోద్వేగపూరిత సందేశాన్ని ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేశాడు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలుసుకున్న నందమూరి బాలకృష్ణ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తెలుగుదేశం పార్టీ నేత టాలీవుడ్ సినీ హీరో నందమూరి బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం ఉదయం హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని రేవంత్ రెడ్డి ఇంటికి చేరుకున్న బాలకృష్ణ సీఎంకు పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు. ఇక బాలకృష్ణతో పాటు బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రి ట్రస్ట్ సభ్యులు, తదితరులు ఉన్నారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## కేన్స్‌లో సత్తా చాటిన భారతీయ మహిళలు.. ప్రశంసలు కురిపించిన రాహుల్ గాంధీ

ఫ్రాన్స్ వేదికగా జరిగన ప్రతిష్ఠాత్మక 77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో భారతీయ మహిళలు సత్తాచాటిన విషయం తెలిసిందే. ఈ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో మలయాళీ చిత్రం 'ఆల్ వీ ఇమాజైన్ యాజ్ లైట్' ప్రతిష్టాత్మక గ్రాండ్ ప్రిక్స్ అవార్డును గెలుచుకోగా.. భారతీయ నటి అనసూయ సేన్‌గుప్తా ఉత్తమ నటి గా అవార్డు అందుకుని కేన్స్‌లో ఈ అవార్డు గెలిచిన తొలి భారతీయురాలిగా అరుదైన ఘనత సాధించింది. అయితే ఈ ఫిల్మ్‌ఫెస్టివల్‌లో భారతీయ మహిళలు సత్తా చాటడంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వీరిపై ప్రశంసల వర్షం కురిపించాడు."77వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో మెరిసిన భారతీయ తారలు. ప్రతిష్టాత్మక కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో గ్రాండ్ ప్రిక్స్ అవార్డును గెలుచుకున్నందుకు పాయల్ కపాడియాకు అలాగే 'ఆల్ వి ఇమాజిన్ యాజ్ లైట్ టీమ్ మొత్తానికి అభినందనలు. 'ది షేమ్‌లెస్ ' అనే చిత్రంలో నటనకు గాను 'అన్ సర్టెయిన్ రిగార్డ్' కేటగిరీలో ఉత్తమ నటిగా అవార్డు గెలుచుకున్న అనసూయ సేన్‌గుప్తాకు అభినందనలు. ఈ మహిళలు చరిత్ర లిఖించి మొత్తం భారతీయ చిత్ర పరిశ్రమకి ఆదర్శంగా నిలుస్తున్నారు". అంటూ రాహుల్ గాంధీ రాసుకోచ్చాడు.



## ముద్దుతో వాళ్లకే ఇబ్బంది



మిల్కీ బ్యూటీ తమన్నా పేరు చెబితే చాలు యువత గుండె వేగం పెరుగుతుంది. గ్లామర్‌తో కుర్రకారును, డ్యాన్స్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను కట్టిపడేసే ఈ బ్యూటీ.. స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతూనే స్పెషల్ సాంగ్స్‌తో అదరగొట్టింది. నెగెటివ్ క్యారెక్టర్ చేయడానికీ వెనుకాడబోనని 'మ్యాస్ట్రో' సినిమాతో నిరూపించుకుంది. కెరీర్ ప్రారంభం నుంచీ గ్లామర్ రోల్స్ చేయడానికి ఏమాత్రం ఆలోచించని తమన్నా.. ముద్దు సీన్లకు కాస్త దూరంగానే ఉంది.అయితే, తాజాగా ఆ హద్దులను కాస్తా చెరిపేసింది. 'లస్ట్ స్టోరీస్ 2', 'జీ కర్దా' వెబ్ సిరీస్‌లలో శృంగార సన్నివేశాల్లో రెచ్చిపోయిందీ భామ. దానిపై ట్రోల్స్ కూడా విపరీతంగా వచ్చాయి. అయితే, వాటిపై తమన్నా చేసిన కామెంట్స్ మరోసారి వైరల్ అవుతున్నాయి. 'నటిగా అన్ని రకాల క్యారెక్టర్లు చేయాలి కదా! ఆ ఉద్దేశంతోనే శృంగార సన్నివేశాల్లో నటించకూడదని పెట్టుకున్న రూల్స్ బ్రేక్ చేశాను.ముద్దు సీన్లలో నటించే సమయంలో హీరోయిన్లు చాలా ఇబ్బంది పడతారు అని చాలామంది అనుకుంటారు. అయితే, అలాంటి సన్నివేశాల్లో నటించడానికి హీరోయిన్ల కంటే మగవాళ్లే ఎక్కువగా టెన్షన్ పడతారు. తోటి నటి ఇబ్బంది పడకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని భావిస్తారు. హీరోయిన్లు ఏమనుకుంటారో అనే భావనతో ఒత్తిడికి లోనవుతుంటారు. దీనివల్ల ఆ సన్నివేశంపై ఎక్కువ ఎఫెక్ట్ పడుతుంది. నటీనటులిద్దరూ ముందుగా ఒక అండర్‌స్టాడింగ్‌కు రావాలి. అప్పుడే ఏ ఇబ్బందీ లేకుండా ఆ సన్నివేశం పండుతుంద'ని కామెంట్ చేసింది.



## దేనికైనా రెడీ.. ఈ రోజు ఉండి రేపు ఫేడ్ అయిపోయే ఇమేజ్ గురించి పట్టించుకోను: కామాక్షి భాస్కర్ల

విరూపాక్ష, పొలిమేర, పొలిమేర 2, మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్, రౌడీ బాయ్స్, ఓం భీమ్ బుష్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైంది కామాక్షి భాస్కర్ల. విభిన్నమైన క్యారెక్టర్లు చేసి మెప్పించింది. 'సైతాన్' వెబ్‌సిరీస్‌లో బోల్డ్‌గా నటించి షాక్ ఇచ్చింది. ఇటీవల ఒక యూట్యూబ్ చానెల్‌తో చిట్‌చాట్‌లో హాట్ కామెంట్స్ చేసింది కామాక్షి. 'బోల్డ్ క్యారెక్టర్లు చేయడానికి రెడీ. అమాయక పాత్ర అయినా, బోల్డ్ క్యారెక్టర్ అయినా నటికి ఒకటే! కథానుగుణంగా పాత్ర ఉంటుంది.ఆ రోల్‌ను పండించడం నటిగా నా విధి. కథ, సన్నివేశం డిమాండ్ చేస్తే.. దుస్తులు లేకుండా నటించడానికి కూడా నేను సిద్ధం. ఈ రోజు ఉండి రేపు ఫేడ్ అయిపోయే ఇమేజ్, అందం గురించి పెద్దగా పట్టించుకోను. నేను మంచి డ్యాన్సర్‌ని. పాట నచ్చి, మంచి యాక్టర్ పక్కన అయితే స్పెషల్ సాంగ్ చేయడానికీ రెడీ. ఈ విషయాలన్నీ గుర్తుంచుకుని దర్శకులు ఆఫర్లు ఇవ్వాలి' అని చెప్పుకొచ్చిందీ చిన్నది.